## పనులను త్వరగా పూర్తిస్థాయిలో చేపట్టాలి




2






జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

నిజామాబాద్

మంగళవారం 4 జూన్ 2024 పేజీలు 8


# ఉత్కంఠ..!

### - నేడే ప్రజా తీర్పు - కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

ఆదిలాబాద్, జూన్ 3: లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు ఎవరిదనేది సర్వత్ర ఉత్కంఠగా మారింది. అధికార కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యాన్ని నిలుపుకునేందుకు ఆరాట పడుతుండగా బీజేపీ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు ధీమాతో కనిపిస్తోంది. బీఆర్ఎస్ గెలిచి తీరాలనే పట్టుతో ఉంది. లోక్‌సభ ఎన్నికల బరిలో మొత్తం 12మంది అభ్యర్థులు ఉన్నా అదృష్టం ఎవరిని వరిస్తుందోనన్న చర్చ జోరుగా సాగుతోంది. జిల్లాలవారీగా వేరువేరు కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఓట్ల లెక్కింపు ప్రక్రియను చేపట్టనున్నారు. పార్లమెంట్ పరిధిలోని 7అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 16లక్షల 50వేల 175 ఓటర్లు కాగా 12లక్షల 21వేల 563 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. దీంతో 74.03 శాతం పోలింగ్ నమోదైనట్లు అధి కారులు వెల్లడించారు. మొత్తం 23రౌండ్లతో తుదిఫలితం తేలిపోనుంది. ఇన్నాళ్లు అభ్యర్థులు పార్టీ నేతలు వేసిన అంచనాలు ఏమేరకు నిజమవుతాయో మరికొన్ని గంటల్లోనే తెలిసిపోనుంది. ప్రధానపార్టీల అభ్యర్థులు గోడం నగేష్, ఆత్రంసక్కు, ఆత్రంసుగుణ గెలుపుపై ధీమాతోనే కనిపిస్తున్నారు. ఆదివాసీల మద్ధతుతో గెలిచే అవకాశాలు తమకే మెరుగుగా ఉన్నాయని ముగ్గురు అభ్యర్థులు చెబుతున్నా చివరకు వారి మద్ధతు ఎవరికన్నది ప్రశ్నార్థకంగా మారింది. అయితే ఈసారి ఆదిలాబాద్ నుంచి గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టే ఎంపీ ఎవరన్నదే హాట్‌టాపిక్‌గా మారింది. ఇప్పటికే కొన్ని వార్త సంస్థలు, ఎగ్జిట్ పోల్స్‌ను విడుదల చేయడంతో సర్వత్ర చర్చనీయాంశంగా మారింది.

## ప్రజల సెంట్‌మెంట్‌తో గేమ్ ఆడుతున్న మోదీ

**నిజామాబాద్** జూన్ 3: మతం అనే సెంటిమెంట్ పేరిట మోదీ ప్రజలతో గేమ్ ఆడుతున్నారని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు అన్నారు. సోమవారం కొండగట్టు అంజన్న దర్శనానికి వెళ్తూ జిల్లా కేంద్రంలో కాసేపు కాంగ్రెస్ నాయకులతో సమావేశమయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాహుల్‌గాంధీ అధికారంలోకి వస్తే పేదలకు న్యాయం జరుగుతుందని, మోదీ ప్రభుత్వం వస్తే అగ్రకుల నాయకులకే ప్రయోజనం కలుగుతుందని అన్నారు. గతంలో కేదార్‌నాథ్, మొన్న కన్యాకుమారీకి వెళ్లి స్వామి వివేకానంద దగ్గర కూర్చొని మోదీ ధ్యానం చేశారని, వివేకానంద స్వామి అన్ని మతాలను సమానంగా చూసేవారని, నరేంద్ర మోదీ హిందువులపైనే ఎక్కువ ఆలోచన చేస్తూ దేశంలోని మతాలను విడదీయాలన్న ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మతాల పేరిట రెచ్చగొడుతున్నారన్నారు. మతం అనే సెంటిమెంట్ పేరిట మోదీ ప్రజలతో గేమ్ ఆడుతున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నందున ఇండియా కూటమి ఆధిక్యతను సాధించాలని కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకోవడానికి వచ్చినట్లు చెప్పారు.

# జిల్లాలో మోస్తరు వర్షం



నిజామాబాద్ జూన్ 2: జిల్లాను తొలకరి పలకరించింది. సోమవారం జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తరు వర్షం కురిసింది. మధ్యాహ్నం 3.30 గంటల వరకు సూర్యుడు భగ్గుమనడంతో నిప్పుల కుంపటిగా మారిన వాతావరణం వర్షంతో కాస్తా చల్లబడింది. దీంతో ప్రజలు ఒకింత ఊపిరిపీల్చుకున్నారు. సాయంత్రం 4 గంటల నుంచి ఉరుములు, మెరుపులతో ప్రారంభమైన వర్షం మోస్తరుగా కురిసింది. పలు మండలాల్లో గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం పడింది. కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలో పిడుగుపడి రెండు గేదెలు మృతి చెందాయి. సుదర్శన్‌రెడ్డి అనే రైతు పొలంలోని తాటిచెట్టుపై పిడుగు పడటంతో చెట్టు దగ్ధమైంది. అనేక ప్రాంతాలతోపాటు పలు మండలాల్లో సాయంత్రం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

## అనారోగ్యంతో మరణించిన కుటుంబాలకి

# కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది



**సిరికొండ, జూన్ 3 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్:** మండలంలో అనారోగ్యంతో మరణించిన కుటుంబాలకి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని,ముషీర్ నగర్ గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో దెగవత్ సంతోష్ నాయక్ మరణించిన విశయాన్ని తెలుసుకొని మనకు ఎల్లవేళలా అండగా ఉండే వెల్మ భాస్కర్ రెడ్డి సోమవారం ముషీర్ నగర్ గ్రామానికి వచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మన అందరికి రూరల్ మన ఎమ్మెల్యే భూపతి రెడ్డి, మరియు నేను మీకు, మన కాంగ్రెస్ కుటుంభ సభ్యులకు అండగా ఉంటాం అని ధైర్యం చెపుతూ ప్రస్తుత నిత్యవసరాలకోసం 5000 అందజేసి భవిష్యత్తులో మీ పిల్లల చదువుల, ఆరోగ్య పరంగా అన్ని విదాలుగా కుటుంబానికి ఎలాంటి సహాయం అవసరం అయిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి సహాయం తో మీకు అండగా ఉంటాం అని హామీ ఇచ్చి వారిని ధైర్యంగా ఉండాలని చెప్పి వెళ్లడం జరిగిందీ. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి తో పాటుగా ముషీర్ నగర్ ఎంపీటీసీ సెవంత నౌసిలాల్ ,మాజీ సర్పంచ్ సరోజన దర్శింగ్,గ్రామ శాఖ సీనియర్ నాయకులు మలవత్ గజన్ లాల్ నాయక్,ధోనీ మోహన్, మాలవత్ మోజీరామ్,పిపావత్ మురళి,నరేందర్ గురిజల, ఉమ్ల నాయక్,పిపవత్ జగన్,పిపవత్ రమేష్, రోతావన్ తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠ!

- **నేడే ప్రజా తీర్పు**
- **కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి**
- **ఆసిఫాబాద్ సెగ్మెంట్‌లో 16, సిర్పూర్ సెగ్మెంట్‌లో 14 టేబుళ్లు**
- **23 రౌండ్లలో ఓట్ల లెక్కింపు**

**నిజామాబాద్,జూన్ 3:** లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు ఎవరిదనేది సర్వత్ర ఉత్కంఠగా మారింది. అధికార కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యాన్ని నిలుపుకునేందుకు ఆరాట పడుతుండగా బీజేపీ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు ధీమాతో కనిపిస్తోంది. బీఆర్ఎస్ గెలిచి తీరాలనే పట్టుతో ఉంది. లోక్‌సభ ఎన్నికల బరిలో మొత్తం 12మంది అభ్యర్థులు ఉన్నా అదృష్టం ఎవరిని వరిస్తుందోనన్న చర్చ జోరుగా సాగుతోంది. ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాలవారీగా వేరువేరు కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఓట్ల లెక్కింపు ప్రక్రియను చేపట్టనున్నారు. పార్లమెంట్ పరిధిలోని 7అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 16లక్షల 50వేల 175 ఓటర్లు కాగా 12లక్షల 21వేల 563 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. దీంతో 74.03 శాతం పోలింగ్ నమోదైనట్లు అధి కారులు వెల్లడించారు. మొత్తం 23రౌండ్లతో తుదిఫలితం తేలిపోనుంది. ఇన్నాళ్లు అభ్యర్థులు పార్టీ నేతలు వేసిన అంచనాలు ఏమేరకు నిజమవుతాయో మరికొన్ని గంటల్లోనే తెలిసిపోనుంది. ప్రధానపార్టీల అభ్యర్థులు గోడం నగేష్, ఆత్రంసక్కు, ఆత్రంసుగుణ గెలుపుపై ధీమాతోనే కనిపిస్తున్నారు. ఆదివాసీల మద్ధతుతో గెలిచే అవకాశాలు తమకే మెరుగుగా ఉన్నాయని ముగ్గురు అభ్యర్థులు చెబుతున్నా చివరకు వారి మద్ధతు ఎవరికన్నది ప్రశ్నార్థకంగా మారింది. అయితే ఈసారి ఆదిలాబాద్ నుంచి గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టే ఎంపీ ఎవరన్నదే హాట్‌టాపిక్‌గా మారింది. ఇప్పటికే కొన్ని వార్త సంస్థలు, ఎగ్జిట్ పోల్స్‌ను విడుదల చేయడంతో సర్వత్ర చర్చనీయాంశంగా మారింది.

**- అభ్యర్థుల్లో హైటెన్షన్..**

కౌంటింగ్‌కు సమయం దగ్గరపడుతున్న కొద్ది ప్రధానపార్టీల అభ్యర్థుల్లో హైటెన్షన్ కనిపిస్తోంది. మంగళవారం ఉదయం 8గంటలకు కౌంటింగ్ ప్రారంభంకానుంది. సుమారుగా 10-15రౌండ్లు పూర్తికాగానే ఎవరు గెలు స్తారన్నది దాదాపుగా తేలిపోనుంది. మద్ధతుగా నిలిచే నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు పూర్తయ్యేంత వరకు అభ్యర్థులు గెలుపుపై ఆశలు పెట్టుకుంటున్నారు. ఒకవేళ అంచనాలు తారుమారైతే కౌంటింగ్ కేంద్రాన్ని వదిలివెళ్లే అవకాశాలు లేకపోలేదు. త్రిముఖ పోటీలో నువ్వానేనా అన్నట్లుగా ఫలితాలు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయినా తుది ఫలితాలు వెల్లడైతేనే ఎవరు గెలిచేది స్పష్టంకానుంది. వివిధ రకాలుగా వినిపిస్తున్న ఊహాగానాలతో అభ్యర్థులు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. ఇన్నాళ్లు అభ్యర్థులు, పార్టీ నేతలు వేసిన అంచనాలకు లెక్క కుదురుతుందో లేదో తెలియాలంటే మరికొన్ని గంటలు వేచి చూడాల్సిందే. పోస్టల్ బ్యాలెట్ ఫలితాల ఆధారంగా అభ్యర్థుల గెలుపును అంచనా వేయవచ్చుననే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

**- అంతటా అదే చర్చ..**

లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్‌కు సమయం దగ్గర పడుతున్న కొద్ది రాజకీయ వర్గాల్లో బెట్టింగ్‌లు, చాలెంజింగ్ జోరు కనిపిస్తోంది. అభ్యర్థుల గెలుపుపై ఎవరికి వారే అంచనాలు వేసుకుంటూ బెట్టింగ్‌లకు దిగుతు న్నారు. పట్టణం, పల్లె అనే తేడా లేకుండా అంతటా పార్లమెంట్ ఫలితాల పైననే చర్చించుకోవడం కనిపిస్తోంది. అభ్యర్థుల గెలుపోటములు ఎలా ఉన్నా ఫలితం కోసం అభిమాన కార్యకర్తలు, రాజకీయవర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. తమకున్న రాజకీయ పరిజ్ఞానంతో పక్కాగా తమ అభ్యర్థే గెలుస్తాడని బలంగా చెబుతున్నారు. వందల రూపాయల నుంచి వేలు, లక్షల్లో బెట్టింగ్‌లు కొనసాగుతున్నాయి. దీన్ని బట్టి చూస్తే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలుస్తూనే ఉంది. లోక్‌సభ ఫలితాలతో మునిగే దెవరో, తేలేదెవరో మరికొన్ని గంటల్లోనే తేలిపోనుంది. పార్లమెంట్ పరిధిలో ఏ నలుగురు కలిసినా లోక్‌సభ కౌంటింగ్ పైననే చర్చించుకోవడం కనిపిస్తోంది.

**- మొదలైన కౌంట్‌డౌన్..**

లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్‌కు అధికార యంత్రాంగం అంతా సిద్ధం చేసింది. మంగళవారం ఉదయం నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా చేపట్టేందుకు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తిచేశారు. ఇప్పటికే కౌంటింగ్ సిబ్బందికి తుదివిడత శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిచేసి ఓట్ల లెక్కింపు ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఫలితాలను సకాలంలో వెల్లడించేందుకు మూడు కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు ప్రత్యేకంగా రిటర్నింగ్, అబ్జర్వర్‌లను నియ మించారు. మొత్తం 108మంది కౌంటింగ్ సిబ్బందిని నియమించగా సూపర్‌వైజర్లు 36మంది, కౌంటింగ్ అసిస్టెంట్ 36, కౌంటింగ్ మైక్రో అబ్జర్వర్స్ 36మంది సిబ్బందిని నియమించారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్‌కు మొత్తం 68మంది సిబ్బందిని నియమించగా సూపర్‌వైజర్లు 17మంది, కౌంటింగ్ అసిస్టెంట్లు 34మంది, మైక్రో అబ్జర్వర్స్ 17మందిని నియమించారు. ఒక్కో నియోజకవర్గంలో 14టేబుళ్లను ఏర్పాటు చేశారు. ఒక్కో టేబుల్‌కు నలుగురు సూపర్‌వైజర్లు, ఇద్దరు కౌంటింగ్ సిబ్బంది, మరో ఇద్దరు మైక్రో అబ్జర్వర్లను నియమించారు. కౌంటింగ్‌కు వచ్చే అధికారులు, రాజకీయ పార్టీల నేతల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్‌లను అనుమతించరాదనే నిబంధనను అమలుచేస్తున్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లే ముందు ప్రతిఒక్కరిని క్షుణంగా పరిశీలించిన అనంతరమే లోనికి పంపనున్నారు.

## పాఠశాలలో పనులను పరిశీలించిన ఎంపీడీవో



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 03 :** పాఠశాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ అన్నారు. సోమవారం రెంజల్ మండలంలోని పేపర్ మిల్, నీలా, కందకుర్తి, గ్రామాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను జరుగుతున్న వాటిని మండల అభివృద్ధి అధికారి పరిశీలించారు. పాఠశాలలోని మరుగుదొడ్లు, విద్యుత్ ,త్రాగునీటి ఇతర రిపేర్లను సంబంధించిన పనులను పరిశీలించారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పాఠశాలలు ప్రారంభం కాకముందే పూర్తిస్థాయిలో పనులను చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ నిర్వాకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి



**రుద్రూర్, జూన్ 3 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలో మహమ్మద్ మక్బూల్ కు చెందిన పాడి గేదె విద్యుత్ షాక్ తో సోమవారం ఉదయం మృతి చెందింది. దీని విలువ రూ.70 వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు ఆర్థికంగా తీవ్ర నష్టం కలిగిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ద్వారా, విద్యుత్ శాఖ ద్వారా నష్ట పరిహారం ఇప్పించాలని ఆయన కోరారు.

## పనులను త్వరగా పూర్తిస్థాయిలో చేపట్టాలి



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 03 :** రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులతో పనులు చేపడుతున్న వాటిని పూర్తిస్థాయిలో చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి వాజిద్ హుస్సేన్ అన్నారు. సోమవారం రెంజల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్నటువంటి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఆయన పరిశీలించారు. పాఠశాల ప్రారంభం వరకు పూర్తిస్థాయిలో పనులను చేపట్టాలని, నిధులతో కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాస్, విద్యాశాఖ అధికారి గణేష్ రావు, ఏఈపిఆర్, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.